www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 22 | శనివారం |6 జులై 2024



కుర్రాళ్లకు భలే ఛాన్స్

8 లో..

తగిన ఏర్పాట్లు చేయకపోవడంతోనే

## తొక్కిసలాట

2 లో..

హాత్రాస్ బాధితులకు రాహుల్ పరామర్శ





వెయిటింగ్ కష్టాలకు

## స్వస్తి పలకనున్న రైల్వేశాఖ

2 లో..

సాధారణ కోచ్ సంఖ్య పెంచే ఆలోచనలో కేంద్రం

తెలంగాణ సీఈవోగా

## సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, జులై 5:** తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్ రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమిం చింది. ఈ మేరకు శు క్రవారం ఈసీ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈ వో వికాస్‌రా జ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితుల్కైన సుద ర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్య దర్శిగా ఉన్నారు. ప్రస్తుతం జీఏడీ సర్వీస్సె స్‌లో సుదర్శన్ రెడ్డి విధులు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.



రేవంత్ సర్కార్

## వ్యూహాత్మక నిర్ణయం

- బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్న కాంగ్రెస్
- డైలమాలో పడ్డ బీఆర్ఎస్ పార్టీ క్యాడర్
- ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరికతో విస్మయం

**హైదరాబాద్, ప్రజానావ :**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నాటికి ఎమ్మెల్యేల బలం పెం చుకునేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పథకాలు రచిస్తోంది. అం దులో భాగం గా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బీఆర్ఎస్ ను మానసికంగా బలహీనంగా మార్చేస్తోంది. కనీసం ఆ పార్టీ నుంచి ఎవరెవరు కాంగ్రెస్ లో చేరుతున్నారో కూడా తెలియనీ యకుండా.. లీకులకు బ్రేకులు వేసి మరీ చేర్చుకుంటోంది. సొంత పార్టీ నేతలే ఒకరిని ఒకరు అనుమానాస్పదంగా చూసు కునే పరిస్థితి ఏర్పడిరది బీఆర్ఎస్ కు. అసలేం జరుగు తోందో తెలియని డైలమాలో ఉంది ఆ పార్టీ క్యాడర్ మొత్తం. ఇలాంటి పరిస్థితిలో బీఆర్?ఎస్?కు మరో భారీ దెబ్బ తగిలింది. గురువారం

మిగతా 2 లో





# నేడు తెలంగాణ, ఏపీ
# సీఎంల భేటీ

- ఇరు రాష్ట్రాల సీఎంలు తొలిసారి భేటీ
- ప్రగతి భవన్ లో అధికారుల ఏర్పాట్లు పూర్తి
- విభజన సమస్యలపై చర్చించే అవకాశం
- షెడ్యూలు 9, షెడ్యూలు 10 సంస్థల విభజనపై చర్చ!
- విద్యుత్తు సంస్థలకు బకాయిలపైనా చర్చలు

**హైదరాబాద్, ప్రజానావ :**

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమం త్రుల సమావేశానికి సమయం దగ్గర పడుతోంది.. ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకు న్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోవైపు.. హస్తిన పర్యటన ముగించి.. హైదరాబాద్‌లో అడుగు పెట్టనున్నారు ఏపీ సీఎం చంద్రబా బు.. ఇక, నేడు ప్రజా భవన్ వేదిక గా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రు లు, ఉప ముఖ్యమంత్రులు సమావే శం కాబోతున్నారు.. ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదన ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు ఏపీ సీఎం.. దానికి అంగీకరించారు తెలంగాణ ముఖ్య మంత్రి.. అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ

కవితకు మరోసారి

## నిరాశ

- ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసు
- జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు పొడిగింపు

2 లో..



## అగ్రివర్సిటీలో డిప్లొమా కోర్సులు

ఈ నెల 10, 11, 12న కౌన్సెలింగ్

2 లో..


త్వరలో విద్యుత్ బిల్లులపై

## క్యూఆర్ కోడ్

వచ్చే నెల నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం



2 లో..



ఆగస్టు 11న రెండు విడతల్లో

## నీట్ పీజీ పరీక్ష

ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 11న రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్టీయే పేర్కొంది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ అంశం దేశవ్యాప్తంగా వివాదం రేపిన విషయం తెలిసిందే. దీంతో జుల్కె 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్షను ముందు జాగ్ర త్త చర్యగా వాయిదా వేసింది ఎన్టీయే. ప్రస్తు తానికి, మెడికల్ ప్రవేశ పరీక్ష నిర్వహణ సం స్థ పరీక్ష తేదీని మాత్రమే ప్రకటించింది ఎన్టీ యే. అడ్మిట్ కార్డలకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయలేదు. పరీక్షకు 10 నుంచి 15 రోజుల ముందు అడ్మిట్ కార్డులు విడుదల చేసే అవకాశం ఉంది.



2 లో..

పెద్దఎత్తున విదేశాలకు

## ఫార్మా ఎగుమతులు

- ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



## టూరిస్టులను ఆకర్షించే విధంగా నల్లమల అభివృద్ధి

పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**అచ్చంపేట, ప్రజానావ :** దేశంలోని టూరిస్టులను ఆకర్షించే విధంగా నల్లమల అడవులను అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి జూప ల్లి కృష్ణారావు అన్నారు. నల్లమలలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి కృష్ణారావు ఇవాళ అచ్చంపేట నుంచి బయలుదేరారు. ముందుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉమామ హేశ్వరం ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఆలయ అభి వృద్ధికి మొదటి విడతగా రూ, 50 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరం వచ్చే విధంగా ప్రధాన రహదారిపై

మిగతా 2 లో

# కవితకు మరోసారి నిరాశ

- ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసు
- జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు పొడిగింపు



**న్యూఢిల్లీ జులై 5 :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జుల్కై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సిబిఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సిబిఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడి ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సిబిఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడితో పాటు సిబిఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణ ఎదురవుతోంది. కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గురవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాల్కైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తోంది.

# నేడు తెలంగాణ, ఏపీ సీఎంల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది.. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన.. ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహారంగా ఉంది. అలాగే ట్రాన్సుకో, ఉన్నత విద్యా మండలి, పట్టాణభివృద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండిరగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం.. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా.. ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట%చి% దీంతో పాటు.. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు.. నదీ జలాల వాటాల గొడవలు.. డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్దమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ.. ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలనే దానిపై క్లారిటీకి రావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతోన్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని తెలంగాణ ఉద్యోగులు అంటున్నారు. విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని రెండు రాష్ట్రాల సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. ఈ విషయం మీద సీఎంల భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యం.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి అంశంలోనూ గొడవలు పడుతూ ఉంటే.. కేంద్రం జోక్యం అనివార్యమవుతుంది. దీంతో పరిస్థితి మరింత జఠిలం కావడం తప్ప.. సమస్య సులువుగా పరిష్కారం కాదనేది ప్రభుత్వ పెద్దల ఆలోచన. దీంతో ముందుగా ఈజీగా సాల్వ్ అయ్యే పరిష్కారాలేంటో చూసుకుని.. వీల్కైనంత త్వరగా మెజార్టీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందట.. అయితే, ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు.. ఇంకా ఎవరెవరు పాల్గొంటారు.. అజెండా ఏంటి అనేదానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# రేవంత్ సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

అర్ధరాత్రి ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి కాంగ్రెస్‌లో చేరడం సంచలనం రేపింది. ఎక్కడా కూడా హడావుడి లేకుండా, ఎలాంటి ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా ఎమ్మెల్సీల చేరిక జరిగింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాసు మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలు ఉన్నారు. ఇకపై కంటిన్యూగా జాయినింగ్స్ ఉంటాయని టీపీసీసీకి చెందిన నేతలు చెబుతున్నారు.. తమ టార్గెట్ 25 మంది ఎమ్మెల్యేలని, ఇప్పటికే ఆరుగురు చేరగా, త్వరలో మిగతా వారంతా చేరుతారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలతో కలుపుకుంటే ప్రస్తుతం అధికార పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరుకుంది. కాగా తెలంగాణ శాసన మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40. ప్రస్తుతం 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఆరుగురు మాత్రమే సభ్యులు న్నారు. తాజాగా ఆరుగురు సభ్యులు చేరడంతో వారి బలం 12కు చేరింది. వామపక్ష ఎమ్మెల్సీ మద్దతుతో కలిపితే 13కు చేరుతుంది. కాంగ్రెస్ పార్టీకి మరో ఐదారు సీట్లు ఉంటే మండలిలో కూడా మెజారిటీ దక్కుతుంది. ప్రస్తుతం తెలంగాణ మండలిలో బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు. కీలక బిల్లులను నెగ్గించుకునే రేవంత్ ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా ముందుకు సాగే వీలుంటుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, భాను ప్రసాద్, దండె విఠల్, ఎం.ఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ పార్టీ మారారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ హెూటల్ సమావేశమైన వారు రాత్రి 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ముగించుకుని ఇంటికి చేరుకోగానే వారు పార్టీలో చేరారు. సీఎం ఢిల్లీ నుంచి వచ్చిన నిమిషాల్లోనే చేరికల కార్యక్రమం చకచకా పూర్తవడం గమనార్హం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరబోతున్నారని గత కొన్ని రోజుల నుంచి పొలిటికల్ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఫలానా ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారంటూ మీడియా సర్కిళ్లలోనూ డిస్కషన్స్ జరుగుతూనే ఉన్నాయి. కానీ పార్టీ తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలతో ఎవరు, ఎప్పుడు పార్టీ చేంజ్ అవుతున్నారనే విష యం ఇటు పబ్లిక్‌తో పాటు పార్టీ నేతలకూ తెలియ డం లేదు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ప్రతిపక్ష పార్టీలకు చిక్కకుండా అమలవుతున్నాయని కాం గ్రెస్ పార్టీ నేతలు సంతోష పడుతున్నారు. తాను పార్టీ మారడం లేదని స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన దానం నాగేందర్.. ఆ మరుసటి రోజె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన తాను కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయనని చెప్తూనే భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని స్ట్రాంగ్‌గా చెప్పిన పోచారం శ్రీనివాసరెడ్డి సైతం కాంగ్రెస్ కండుమా మార్చుకున్నారు. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో బీఆర్ఎస్‌లో ఎవరిని నమ్మా లో.. ఎవరిని నమ్మకూడదో.. తెలియడం లేదు.

## పెద్దఎత్తున విదేశాలకు
# ఫార్మా ఎగుమతులు

- ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ ప్రజానావ :**నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరా బాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వ ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే దృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిరదన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు . రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రావిరీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు తోడ్పాటు అందించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.



## తగిన ఏర్పాట్లు చేయకపోవడంతోనే
# తొక్కిసలాట

### హాత్రాస్ బాధితులకు రాహుల్ పరామర్శ

**లక్నో :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ శుక్రవారం హత్రాస్‌ను సందర్శించి, తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించారు. మతపరమైన కార్యక్రమానికి తగిన పోలీసు ఏర్పాట్లు చేయలేదని, ఇదే తొక్కిసలాటకు దారితీసిందని మృతుల బంధువులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదని రాహుల్ గాంధీ అన్నారు. కాగా మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది బాధాకరమైన సంఘటన. చాలా మంది మరణించారు. నేను ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి చెప్పదలచుకోలేదు, కానీ పరిపాలనలో లోపాలు ఉన్నాయి, ముఖ్యమైన విషయం ఏమిటంటే? వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగితే ఎవరికీ ప్రయోజనం ఉండదని యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని కోరుతున్నాను వారు షాక్‌లో ఉన్నారు, నేను వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలనుకున్నానని రాహుల్ గాంధీ సమావేశం అనంతరం తెలిపారు.



# హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు

### ఘనంగా స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు

**హైదరాబాద్ ప్రజానావ :**ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చంద్రబాబు తొలిసారి నగరానికి వచ్చిన నేపథ్యంలో పార్టీ నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో చంద్రబాబుకు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వద్ద భారీ గజమాలతో సీఎం చంద్రబాబును టీటీడీపీ నేతలు సత్కరించారు. అభిమానులు, క్యాడర్‌కు సీఎం చంద్రబాబు అభివాదం చేశారు. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి జూబ్లీహిల్స్ నివాసం వరకు భారీ ర్యాలీ తీశారు. పసుపు తోరణాలు, స్వాగత ప్లెక్సీలతో చంద్రబాబుకు తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలికారు. వర్షంలోనే చంద్రబాబు ర్యాలీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఇదిలావుంటే శనివారం జరుగనున్న ఇరు రాష్ట్రాల సిఎంల భేటీలో చంద్రబాబు పాల్గొంటారు.

## టూరిస్ట్‌లను ఆకర్షించే
# విధంగా నల్లమల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. రెండు రోజులపాటు నల్లమలలో పర్యటించి పురాతన ఆలయాలతో పాటు టూరిజం పరం గా అభివృద్ధి చేసే ప్రాంతాలను పరిశీలిస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడంతో పాటు ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం రంగాపూర్ నిరంజన్ షావలి దర్గాను మంత్రు లు, ఎమ్మెల్యేలు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అగ్రివర్సిటీలో
# డిప్లొమా కోర్సులు

### ఈ నెల 10, 11, 12వ తేదీల్లో కౌన్సెలింగ్

**హైదరాబాద్ ప్రజానావ :**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ తేదీలను యూనివర్సిటీ ప్రకటించింది. వర్సిటీ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో రెండేళ్ల వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ డిప్లొమో కోర్సులకు ఈ నెల 10, 11, 12వ తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ రఘురా మిరెడ్డి తెలిపారు. మూడేళ్ల డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కూడా ఇవే తేదీల్లో కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. కౌన్సిలింగ్ షెడ్యూల్, విద్యార్థులు తీసుకురావాల్సిన సర్టిఫికెట్లు, ఫీజు వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు.

## త్వరలో విద్యుత్ బిల్లులపై
# క్యూఆర్ కోడ్

### వచ్చే నెల నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం

**న్యూఢిల్లీ :** ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉటంకిస్తూ జూల్కై 1న తమ వినియోగదారులను విద్యుత్తు అధికారిక వెబ్‌సైట్ , మొబ్కైల్ యాప్ ద్వారా నెలవారీ విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరిన తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎస్‌పిడిసిఎల్) విద్యుత్ బిల్లులపై చెల్లింపులు చేయడానికి క్యూఆర్ కోడ్‌ను ముద్రించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, కోడ్‌తో కూడిన బిల్లులు వచ్చే నెల నుండి వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు తమ మొబ్కైల్ ఫోన్ ద్వారా కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వారి బిల్లులను చెల్లించవచ్చు. కొత్త నిబంధనల వల్ల బిల్లుల వసూళ్లపై ఇప్పట్లో ప్రభావం పడలేదని డిస్కమ్ అధికారులు పేర్కొంటున్నారు . శుక్రవారం ఉదయం 10 గంటల వరకు దాదాపు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లులు చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

## వెయిటింగ్ కష్టాలకు
# స్వస్తి పలకనున్న రైల్వేశాఖ

### సాధారణ కోచ్ సంఖ్య పెంచే ఆలోచనలో కేంద్రం



**న్యూఢిల్లీ :** పండుగల సమయంలో రైళ్లలో టిక్కెట్లు దొరకడమే పెద్ద సమస్యగా మారింది. కొన్ని వారాలకు ముందుగానే టికెట్ బుక్ చేసుకున్నా.. నిరీక్షణ తప్పదు. అయితే రానున్న రెండేళ్లలో టిక్కెట్ల వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకాలని రైల్వేశాఖ ప్లాన్ చేసింది. ఇక ప్రయాణికులు కొన్ని రోజులు మందుగా టికెట్ బుక్ చేసుకున్నా.. సీట్ దొరికే అవకాశం రానుంది. ఎలా అనుకుంటున్నారా..? రైల్వే శాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2024-25 మరియు 2025-26 సంవత్సరాల్లో 10,000 నాన్-ఏసీ కోచ్‌లను తయారు చేయాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. దాని నెట్‌వర్క్‌లో సామాన్యుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి.. ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4,485 నాన్-ఏసీ కోచ్‌లను, 2025-26లో మరో 5,444 కోచ్‌లను ప్రవేశపెడతామని మంత్రిత్వ శాఖ ఉత్పత్తిని పెంచే ప్రణాళికను వెల్లడిస్తూ ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదనంగా.. రైల్వే తన రోలింగ్ స్టాక్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడానికి 5,300 కంటే ఎక్కువ సాధారణ కోచ్‌లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రణాళిక గురించి ఆయన మాట్లాడుతూ.. "భారతీయ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,605 సాధారణ కోచ్‌లను తయారు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి రూపొందించిన ప్రత్యేక అమృత్ భారత్ జనరల్ కోచ్‌లు కూడా ఉన్నాయి. నాన్-ఏసీ స్లీపర్ కోచ్‌లు, ఎస్ఎల్ఆర్ (సిట్టింగ్-కమ్-లగేజ్ రేక్) కోచ్‌లు, అమృత్ భారత్ కోచ్‌లు, హై కెపాసిటీ పార్శిల్ వ్యాన్‌లు, ప్యాంట్రీ కోచ్ లు కూడా తయారు చేస్తారు. భారతీయ రైల్వే కూడా 2025-26లో 2,710 కొత్త జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసింది. అమృత్ భారత్ జనరల్ కోచ్‌లు అధునాతన ఫీచర్లతో ప్రారంభిస్తారు. ఇందులో 1,910 నాన్ ఏసీ స్లీపర్ కోచ్‌లు, 514 సీటింగ్ కమ్ లగేజ్ ర్యాక్ కోచ్‌లను కూడా ప్రారంభించనున్నారు. నిరీక్షణ టిక్కెట్ల సమస్యకు ముగింపు పలకడమే రైల్వే లక్ష్యం. అందుకోసం వేలాది కొత్త కోచ్‌లను తయారు చేస్తున్నాం." అని పేర్కొన్నారు.

# ఆగస్టులో ఎన్డీయే సర్కార్ కూలుతుంది

## లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు



**ఢిల్లీ :** రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్రంలోని మోదీ సర్కారు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం చాలా బలహీనం గా ఉన్నదని, ఆ ప్రభుత్వం ఏ క్షణమైనా కూలి పోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. బలహీన మైన నరేంద్రమోదీ ప్రభుత్వం వచ్చే ఆగస్టు నెలలో కుప్పకూలవచ్చునని లాలూ యాదవ్ అనుమానం వ్యక్తంచేశారు. ఆగస్టులో మోదీ సర్కారు కూలిపోయే అవకాశం ఉన్నదని, కాబట్టి ఏ క్షణమైనా ఎన్నికలు రావచ్చని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే గత రెండు పర్యాయాల్లో బీజేపీకి ఫుల్ మెజారిటీ ఉండేది. ఈసారి బీజేపీకి సొంత మెజారిటీ దక్కలేదు. దాంతో మిత్రపక్షాలతో కలిసి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బలహీన సంకీర్ణ సర్కారు ఏ క్షణమైనా కూలిపోతుందని లాలూ అంచనా వేశారు.

# దేశంలో వాయుకాలుష్య కోరలు

**• ఏటా 12వేల మంది మృతి • 10 నగరాల్లోనే అత్యధిక మరణాలు**



**ఢిల్లీ :** దేశంలో వాయు కాలు ష్యం బారిన పడి ఏటా వేల మంది ప్రణాలు కోల్పోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి ఏటా 12వేల మంది వాయు కాలుష్యం కార ణంగా మ-రణిస్తున్నారు. ఈ విషయాన్ని తాజా గా జరిపిన ఓ పరిశోధనలో శాస్త్రవేత్తలు తెలిపారు. ముఖ్యంగా దేశ రాజధానితో పాటు హర్యానా, పంజాబ్, వారణాసి ప్రాంతాల్లో చనిపోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. దేశంలోని 10 నగరాల్లో ఏటా వాయు కాలుష్యంతో దాదాపు 33వేల మరణాలు సంభవిస్తున్నాయని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ నివేదిక వెల్లడించింది. స్వచ్ఛమైన వాయువు ప్రమాణాలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు సూచించిన ప్రతీ క్యూబిక్ మీటర్ గాలిలో 15 మైక్రో గ్రాములకన్నా ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. కాలుష్యం బారి నుంచి దేశ పౌరులను రక్షించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు పాటించాలని ఆ నివేదిక సూచించింది. ఢిల్లీలో ప్రతీ ఏడాది 2వేల మంది వాయు కాలుష్యం కారణంగా మరణిస్తున్నారని నివేదిక తెలిపింది. కాలుష్యం కారణంగా దేశంలో ఢిల్లీలోనే అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని తెలిపింది. భారత్ లోని మొత్తం 10 నగరాలు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్ కతా, ముంబై, పుణె, సిమ్లా, వారణాసిలో అధ్యయనం చేశారు. ఏటా ఈ నగరాల్లో దాదాపు 33వేల మరణాలు వాయు కాలుష్యం కారణంగా సంభవించి ఉండొచ్చని నివేదిక తెలిపింది. సిమ్లాలో అత్యల్పంగా 59మంది వాయు కాలుష్యంతో మ-రణించారు. అక్కడ సంభవిస్తున్న మరణాల్లో ఇది 3.7 శాతానికి సమానం. మొత్తం 10 నగరాల్లో నమోదైన మరణాల్లో 7.2 శాతం.. కాలుష్యం వల్లే అని నివేదిక తెలిపింది. భారత్ సహా విదేశీ పరిశోధకులు కలిసి ఈ అధ్యయనం చేశారు. 10 నగరాల్లో కాలుష్య రేణువుల స్థాయి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రామాణిక పరిమితులను మించాయని వెల్లడించింది. సంవత్సరంలో 99శాతం రోజులు ఇదే పరిస్థితి ఉంటోందని తెలిపింది. ఢిల్లీలో మరణాల సంఖ్య 0.31 శాతం పెరిగితే బెంగళూరులో అది 3.06 శాతం పెరిగినట్లు వెల్లడించింది. ఇలా వివిధ నగరాల్లో స్వల్ప కాలంలో కాలుష్యం ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేయడం భారత్ లో ఇదే తొలిసారి.

## ఒకరి తర్వాత ఒకరుగా ఐదుగురిని

# వరుసగా మింగేసిన నీళ్ల బావి



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో దారుణం చోటు చేసుకుంది. బావిలో విషవాయువు పీల్చి ఒకరి తర్వాత ఒకరుగా ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఓ తండ్రి, అతని ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. ఈ విషాద సంఘటన ఛత్తీస్‌గఢ్‌లోని చంపా జిల్లా కికిర్దా గ్రామంలో శుక్రవారం (జులై 5) ఉదయం చోటు చేసుకుం ది. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బిలాస్‌పూ ర్ రేంజ్) సంజీవ్ శుక్లా తెలిపిన వివరాల ప్రకారం.. చంపా జిల్లా బిర్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని కికిర్దా గ్రామానికి చెందిన రామ చంద్ర జైశ్వాల్ (60) అనే వ్యక్తి తన ఇంటి పెరట్లోని బావిలో పడిపోయిన చెక్క ముక్క కోసం దాదాపు 30 అడుగుల లోతైన బావిలోకి దిగాడు. అయితే అతను ఎంతసేపటికీ బయట కు రాకపోవడంతో అతడి భార్య గొళ్లుగొళ్లున ఏడుస్తూ ఇరుగు పొరుగు సాయం కోరింది. దీంతో జైశ్వాల్‌ను రక్షించేందుకు రమేశ్ పటేల్ (50), అతని ఇద్దరు కుమారులు రాజేంద్ర పటేల్ (20), జితేంద్ర పటేల్ (25) ముగ్గురూ ఒకరితర్వాత ఒకరు బావిలోకి దిగారు. అయితే ఈ ముగ్గురూ కూడా తిరిగి పైకి రాలేదు. ఆ తర్వాత చంద్ర (25) అనే మరో వ్యక్తి కూడా అందులోకి దిగాడు. అతడు కూడా బయటకు రాలేదు. దీంతో భయాందోళనలకు గురైన గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు బావిలోని విషవాయువు పీల్చి వారంతా చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం బావిలోంచి ఐదుగురి మృతదేహాలను స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ వెలికి తీయగా.. పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం అనంతరం వీరి మరణానికి అసలు కారణం తెలుస్తుందని న్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజీవ్ శుక్లా తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తునట్లు ఆయన వెల్లడించారు. మ-రోవైపు ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ సాయి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కక్కరికి రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# బ్రిటన్ ఎన్నికల్లో రిషి సునాక్ ఓటమి

- లేబర్ పార్టీ ఘన విజయం
- కొత్త ప్రధానిగా కీర్ స్టార్మర్



**హైదరాబాద్ :** బ్రిటన్ రాజకీయాల్లో చారిత్రక ఘట్టం! 14ఏళ్ల పాటు సుదీర్ఘ పాలన సాగించిన కన్జర్వే టివ్ పార్టీ, 2024 యూకే ఎన్నికల్లో దారుణ ఓటమికి అడుగు దూరంలో నిలిచింది. జులై 4న ఎన్నికలు జరగ్గా, ఒక్కొక్కటిగా వెలువడుతున్న ఫలితాల్లో విపక్ష లేబర్ పార్టీ హవా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాల మధ్య తన ప్రధాని పదవికి రిషి సునక్ రాజీనామా చేయనున్నారు. ఓటమికి తాను బాధ్యత వహిస్తున్నట్టు స్పష్టం చేశారు.

### 'క్షమించండి.. నాదే బాధ్యత..'

యూకేలో 650 సీట్లకు ఎన్నికలు జరగ్గా.. మెజారిటీ మార్క్ 326ని ఇప్పటికే దాటేసింది లేబర్ పార్టీ. తాజా సమాచారం ప్రకారం కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ 350కిపైగా సీట్లల్లో విజయం సాధించింది. కన్జర్వేటివ్ పార్టీ మాత్రం 100 కన్నా తక్కువ సీట్లలోనే ప్రస్తుతం ఉంది. ఈ వ్యవహారంపై ప్రధాని రిషి సునక్ స్పందించారు. "2024 యూకే ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించింది. సర్ కీర్ స్టార్మర్‌కి శుభాకాంక్షలు. ఈరోజు, అధికార బదిలీ అనేది ప్రశాంతం, ప్రజల మంచిని కోరుకునే విధంగా జరుగుతుంది. మన దేశ స్థిరత్వం, భవిష్యత్తుకు ఇది చిహ్నంగా నిలుస్తుంది," అని సునక్ అన్నారు. "ఈ ఓటమికి నేను బాధ్యతలు తీసుకుంటున్నాను. క్షమాపణలు," అని రిషి సునక్ స్పష్టం చేశారు. 2010 తర్వాత తొలిసారిగా లేబర్ పార్టీ అధికారంలోకి రానుంది. కీర్ స్టార్మర్ ప్రధాని అవ్వనున్నారు. కానీ పాలన అంత సులభంగా ఉండకపోవచ్చు. కన్జర్వేటివ్ పార్టీని దారుణంగా ఓడించిన ప్రజలు.. లేబర్ పార్టీ ప్రభుత్వంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం, ప్రజా సేవల్లో జాప్యం, జీవన ప్రమాణాల పతనం, నిరుద్యోగం వంటి అంశాలు బ్రిటన్‌ని వెంటాడుతున్న సమయంలో.. వాటిని కొత్త ప్రభుత్వం ఏలా డీల్ చేస్తుందో చూడాలి.

### స్పందించిన కీర్ స్టార్మర్..

యూకే ఎన్నికల ఫలితాలపై లేబర్ పార్టీ నేత, బ్రిటన్‌కి కాబోయే ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. "ధన్యవాదాలు. మీరు మన దేశాన్ని మార్చేశారు. కానీ ఇలాంటి ఫలితాలు మా మీద బాధ్యతను పెంచుతాయి. ఈరోజు కొత్త అధ్యయనాన్ని ప్రారంభిస్తున్నాము. దేశాన్ని పునర్నిర్మించాలి. ప్రజాసేవ కోసం రాజకీయాలు చేయాలి. ప్రభుత్వం మంచి చేయగలదు అని నిరూపించారు. ఈరోజున యూకే భవిష్యత్తు తిరిగొచ్చింది," అని కీర్ స్టార్మర్ అన్నారు. అయితే, కీర్ స్టార్మర్ పాలనలో బ్రిటన్- భారత్ సంబంధం బలపడే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారాల వేళ ఆయన భారత్‌తో బంధంపై సానుకూల వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, భారత్‌తో సరికొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తామన లేబర్ పార్టీ మేనిఫెస్టోలో కూడా స్పష్టం చేశారు. అంటే.. ఇండియాతో ట్రేడ్ ఒప్పందాలు మరింత వేగంగా జరిగే అవకాశాలు లేకపోలేదు. యూకేలో భారత సంతతి ప్రజలను ఆకర్షించేందుకు సైతం ప్రయత్నించారు కీర్ స్టార్మర్.

# బ్రిటన్ ఎన్నికల్లో గెలిచిన భారత సంతతి నేతలు వీరే!



**బ్రిటన్:** యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. కీర్ స్టార్మర్ నాయకత్వంలోని లేబర్ పార్టీ అద్భుత విజయం సాధించింది. బ్రిటన్ పార్లమెంటులో మొత్తం సీట్ల సంఖ్య 650 కాగా.. ఇప్పటివరకు 644 స్థానాల్లో ఫలితాలు తేలాయి. లేబర్ పార్టీ 409 స్థానాలతో తిరుగులేని విజయం అందుకుంది. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 326 కాగా... లేబర్ పార్టీ 400కి పైగా సీట్లతో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది. రిషి సునాక్ నాయకత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 119 స్థానాలు నెగ్గింది. ఓవరాల్ గా... 330 మంది తొలిసారిగా ఎంపీలయ్యారు. ఇక అసలు విషయానికొస్తే... బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో పలువురు భారత సంతతికి చెందిన నేతలు విజయం సాధించారు. వారిలో రిషి సునాక్ కూడా ఉన్నారు. రిషి సునాక్ ఎంపీగా గెలిచినప్పటికీ, తన కన్జర్వేటివ్ పార్టీ ఓడిపోవడంతో ఆయన ప్రధాని పదవి నుంచి దిగిపోవాల్సి వస్తోంది.

### రిషి సునాక్

ప్రస్తుతం బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధానిగా ఉన్న రిషి సునాక్ సార్వత్రిక ఎన్నికల్లో నార్తర్న్ ఇంగ్లండ్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయన గతంలోనూ ఇదే స్థానం నుంచి నెగ్గారు. ఆయన 47.5 శాతం ఓట్లు దక్కించుకున్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరగడం, నిరుద్యోగ సమస్య, ఆరోగ్య బీమా అంశాలు, అంతర్జాతీయ సమస్యలపై ప్రభుత్వ వైఖరి... ఇలా అనేక కారణాలతో రిషి సునాక్ నాయకత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ పట్ల ఎన్నికల్లో తీవ్ర వ్యతిరేకత కనబరిచారు.

### శివానీ రాజా

శివానీ రాజా... లేబర్ పార్టీకి చెందిన మహిళా రాజకీయ నేత. ఆమె ఈ ఎన్నికల్లో లీసెస్టర్ (తూర్పు) నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. మాజీ ఎంపీలు, రాజకీయ దిగ్గజాలు క్లాడ్ వెబ్, కీత్ వాజ్ లీసెస్టర్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్లుగా బరిలో దిగడంతో ఇక్కడ గట్టి పోటీ నెలకొంది. అయితే, శివానీ రాజానే విజయం వరించింది. శివానీ లీసెస్టర్ లోనే పుట్టి పెరిగారు. హెర్రిక్ ప్రైమరీ స్కూల్లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. సోర్ వ్యాలీ కాలేజ్, క్వీన్ ఎలిజబెత్-2 కాలేజీలో చదువుకున్నారు. ఆమె డి మోంట్ ఫోర్ట్ యూనివర్సిటీ నుంచి కాస్మెటిక్ సైన్స్ లో ఫస్ట్ క్లాస్ ఆనర్స్ డిగ్రీ అందుకున్నారు.

### కనిష్క నారాయణ్

వేల్స్ ప్రాంతంలో మైనారిటీ నేపథ్యంతో ఎన్నికైన మొట్టమొదటి భారత సంతతి ఎంపీ కనిష్క నారాయణ్. నారాయణ్ భారత్ లోనే పుట్టారు. 12 ఏళ్ల వయసున్నప్పుడు ఆయన కుటుంబం బ్రిటన్ లోని కార్డిఫ్ కు వలస వచ్చింది. ప్రత్యేక స్కాలర్ షిప్ సాధించి ఈటన్ విద్యా సంస్థలో చదువుకున్న కనిష్క నారాయణ్... ఆ తర్వాత ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్ ఫర్డ్ వర్సిటీ, స్టాన్ ఫర్డ్ వర్సిటీలో విద్యాభ్యాసం చేశాడు.

### సువెల్లా బ్రువెర్మన్

భారత సంతతికి చెందిన సువెల్లా బ్రువెర్మన్ ఈ ఎన్నికల్లో ఫేర్ హామ్ అండ్ వాటర్లూ విల్లా ఎంపీ స్థానం నుంచి విజయం సాధించారు. రిషి సునాక్ క్యాబినెట్లో ఆమె హెూంమంత్రిగా వ్యవహరించారు. అయితే పదవీకాలం మధ్యలోనే ఉద్వాసనకు గురయ్యారు. అప్పట్లో సువెల్లా బ్రువెర్మన్ స్థానంలో జేమ్స్ క్లెవర్లీని హెూంమంత్రిగా నియమించారు. లండన్ పోలీసులు పాలస్తీనా మద్దతుదారుల పట్ల అనుకూల వైఖరిని కనబరుస్తున్నారంటూ చేసిన ఆరోపణలు సువెల్లా బ్రువెర్మన్ కు ప్రతికూలంగా మారాయి.

### గగన్ మహీంద్రా

గగన్ మహీంద్రా బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ తరపున పోటీ చేశారు. సౌత్ వెస్ట్ హెర్ట్ ఫోర్డ్ షైర్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయనకు 16,458 ఓట్లు లభించాయి. ఆయన సమీప ప్రత్యర్థి, లిబరల్ డెమొక్రాటిక్ పార్టీకి చెందిన శాలీ సిమింగ్టన్ కు 12,002 ఓట్లు వచ్చాయి. గగన్ మహీంద్రా... ఓ పంజాబీ హిందు కుటుంబానికి చెందిన వ్యక్తి.

### నవేందు మిశ్రా

నవేందు మిశ్రా స్టాక్ పోర్ట్ ఎంపీ స్థానం నుంచి విజ యం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ ఆయన ఇదే స్థానం నుంచి గెలుపొందారు. నవేందు మిశ్రా లేబర్ పార్టీ నేత. ఎన్నికల్లో ఆయనకు 21,787 ఓట్లు వచ్చాయి.

### సత్వీర్ కౌర్

బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో సౌతాంప్టన్ టెస్ట్ నియోజకవర్గం నుంచి సత్వీర్ కౌర్ జయభేరి మోగించారు. ఆమె లేబర్ పార్టీకి చెందిన మహిళా నేత. ఆమె భారీ మెజారిటీతో నెగ్గారు. సీనియర్ ఎంపీ అలెన్ వైట్ హెడ్ రాజకీయాల నుంచి తప్పుకోవడంతో ఈ ఎన్నికల్లో సత్వీర్ కౌర్ కు టికెట్ ఇచ్చారు.


# నీట్ పరీక్షపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

- నీట్ పేపర్ లీకేజిపై దేశవ్యాప్తంగా దుమారం
- సుప్రీంకోర్టులో విచారణ
- నీట్ పరీక్ష రద్దు చేసేది లేదన్న కేంద్రం
- ఇప్పటికే నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడి
- నీట్ రద్దు చేస్తే లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతారని వివరణ

**ఢిల్లీ :** జాతీయ స్థాయిలో వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో దేశవ్యాప్తంగా దుమారం రేపింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ విచారణలో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేసేది లేదని తేల్చి చెప్పింది. పోటీ పరీక్షలను పారదర్శక రీతిలో నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పేపర్ లీకేజి కేసులో ఇప్పటికే నిందితులను అరెస్ట్ చేశామని, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తన అఫిడవిట్ లో వెల్లడించింది. అయితే, భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు లేవని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వివరించింది. అందువల్ల నీట్ పరీక్ష రద్దు చేయడం సరికాదని అభిప్రాయ పడింది. నీట్ పరీక్షను రద్దు చేస్తే నిజాయతీగా పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతారని వివరించింది.

# టీమిండియాకు రూ.11 కోట్ల నజరానా

## ప్రకటించిన మహారాష్ట్ర సీఎం షిండే



**ఢిల్లీ :** అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహించిన టీ20 వరల్డ్ కప్ టోర్నీలో విజేతగా నిలిచి స్వదేశానికి తిరిగొచ్చిన టీమిండియాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా, వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా జట్టుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే రూ.11 కోట్ల నజరానా ప్రకటించారు. ఇవాళ ముంబయిలోని మహారాష్ట్ర విధాన్ భవన్ లో టీమిండియా ఆటగాళ్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, యశస్వి జైస్వాల్, శివమ్ దూబేలను మహారాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలోనే సీఎం ఏక్ నాథ్ షిండే టీమిండియాకు నజరానా ప్రకటించారు. కాగా, తన ప్రసంగంలో షిండే మాట్లాడుతూ, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను వరల్డ్ కప్ లో టీమిండియా ఓడించడం తనకెంతో సంతోషం కలిగించిందని అన్నారు. దక్షిణాఫ్రికాతో ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్ వద్ద పట్టిన అద్భుత క్యాచ్ గురించి ప్రస్తావించారు. అంతేకాదు, మహారాష్ట్ర క్రికెట్ కు చెందిన పరాస్ మాంబ్రే, అరుణ్ కనాడే టీమిండియా సహాయక సిబ్బందిగా తమ పాత్రను విజయవంతంగా నిర్వర్తించారని సీఎం షిండే అభినందించారు. గతరాత్రి ముంబయి మెరైన్ డ్రైవ్ లో లక్షలాది మంది హాజరైన టీమిండియా విక్టరీ పరేడ్ లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేశారంటూ పోలీసులను కూడా అభినందించారు.



## నిర్మాణ పనులను వేగవంతం చేయండి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, ప్రజానావ:** వికారాబాద్ జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్టేట్ చాంబర్‌లో ప్లైఓవర్ బ్రిడ్జి, ఆస్పత్రి, వైద్య కళాశాల నిర్మాణాల పనుల పురోగతిపై సంబంధిత ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన సమీక్షించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆసుపత్రి, కళాశాలకు అవసరమైన సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా త్వరలో ప్రారంభించుకొనున్న ఆసుపత్రికి మౌలిక సదుపాయాలతో పాటు నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులపై ఆర్‌అండ్‌బీ అధికారులను సభాపతి అని తెలుసుకున్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, ఆర్‌అండ్‌బీ ఈఈ లాల్ సింగ్, మిషన్ భగీరథ ఈఈ బాబు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఆర్‌అండ్‌బీ డీఈ తదితరులున్నారు.

## జిల్లా గణాంక దర్శన పుస్తకం ఆవిష్కరణ



**సిరిసిల్ల, ప్రజానావ:** ముఖ్య ప్రణాళిక శాఖ వారు తయారు చేసిన (జిల్లా గణాంక దర్శని) 'రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యాండ్ బుక్ అఫ్ స్టాటిస్టిక్స్-2022-23'ను శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు గణాంకాలు అయువు పట్టు అని, ఈ సమాచారం అందరికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. గణాంక శాఖ జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం లెక్కింపు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ప్రపంచానికి తెలపడంలో ఈ పుస్తకం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణచంద్ర రావు, బీ. చంద్రమౌళి, ఎన్. శ్యాంసుందర్, ఉప గణాంక అధికారి, సీనియర్ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ ప్రజానావ:** దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో గురువారం జరిగిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ దేవరకొండ డిపో సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.రెడ్డి, జిల్లా కార్యదర్శి బాసాని వెంకటయ్య, జిల్లా అడ్వైజర్ మొయినుద్దీన్ హాజరై మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిం చిందని భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారమే ఎజెండగా పనిచేస్తుందని వారు అన్నారు. అనంతరం దేవరకొండ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన డిపో కార్యదర్శిగా బి. యాదయ్య, డిపో అధ్యక్షులు డీ యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వీజే రెడ్డి, సహాయ కార్యదర్శి లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శి ఎండీ జానీ పాషా తదితరులను ఎన్నుకున్నారు.



## త్వరలోనే తెలంగాణలో మరో యూనివర్సిటీ..!

**హైదరాబాద్ ప్రజానావ:** తెలంగాణ విద్యార్థులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. గత ఏడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కొత్త కొత్త మార్పులను తీసుకొస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే కూడా మెరుగైన వైద్యం, విద్యను అందించేందుకు ప్రణాళికలను రచిస్తోంది. ముఖ్యంగా కోడంగల్ నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయనున్నారు. మధిరలో కూడా మరో కళాశాల ఏర్పాటు చేయనున్నారు. దీంతో బీజేపీ నేతలు సీఎం, డిప్యూటీ సీఎం నియోజకవర్గాల్లోనే మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తే.. మిగతా నియోజక వర్గాల పరిస్తితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో స్కిల్ యూనివర్శి టీ ఏర్పాటుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్వరలోనే రాష్ట్రంలో రాజీవ్ గాంధీ స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. న్యాక్ సెంటర్ వద్ద మె-ుత్వం 32 ఎకరాల విస్తీరణంలో స్కిల్ వర్సిటీ నిర్మిస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఫార్మా దిగ్గజాలు సీఎస్ఆర్ ఫండ్స్ ఇవ్వాలని కోరారు. రూ.32 వేల కోట్ల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- గస్తీ, పెట్రోలింగ్‌ను పెంచాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- బోయినపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ



**బోయినపల్లి, ప్రజానావ:** పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాధితులు చేసిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం ఆయన బోయినపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, జీడీ ఎంట్రీ రికార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పెట్రోలింగ్‌లను పెంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కారు నిరంతరం గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్, సిబ్బంది ఉన్నారు.



ఆషాఢ బోనాలకు భాగ్యనగరం సిద్ధమైంది. ఈ నెల 7 ఆదివారం గోల్కొండ ఖిల్లా నుంచి బోనాల జాతరకు తెరలేవనుంది. ఆషాఢ మాసం ప్రారంభం కావడంతో గోల్కొండలోని జగదాంబికా, మహం కాళి అమ్మవార్లకు అర్చకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య రోజు కావడంతో మెట్లకు బొట్లు పెట్టి భక్తులు కూడా ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి యేడాది ఆషాఢ మాసం అమావాస్య రోజున అమ్మవారికి స్వాగతం పలుకుతూ ఆలయ మెట్లకు బొట్లు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. మెట్లకు బొట్లు పెట్టేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

– హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ

## వంద కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ ప్రజానావ:** అరేయ్ బిడ్డ నేను కేసీఆర్ శిష్యుడిని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మీరు ఇలాంటి వంద కేసులు పెట్టిన కూడా.. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మేము కేసీఆర్ నాయకత్వంతో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని కాంగ్రెస్కు సవాల్ విసిరారు. ఇంకో సంవత్సరం ఆగితే డైరెక్ట్ గా ముఖ్యమంత్రి కాన్వాయికే అడ్డం తిరుగుతాం.. ఏం చేస్తారో చేసుకోండంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి పై రెండ్రోజుల క్రితం క్రిమినల్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. భారత్ న్యాయ సంహిత చట్టంలో కేసు నమోదు అయిన మొట్టమొ దటి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డినే. జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహారించిన తీరుపై జడ్పీ సిఈవో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి బయటికి వెళ్ళే సమయం లో కౌశిక్ రెడ్డి అడ్డుకుని బైఠాయించారు. దీంతో ఆయనపై భారత్ న్యాయ్ సంహిత యాక్ట్ ప్రకారం సెక్షన్ 221,126 (2ఊ కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ చట్టం అమలులోకి వచ్చిన రెండవ రోజే కౌశిక్ రెడ్డి పై నమోదు అయింది.



సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాము ప్రభాకర్ అనే నేత కార్మికుడు శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నేతన్న విగ్రహంపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. కొన్ని నెలలుగా సిరిసిల్లలో పవర్‌లూమ్‌లు బంద్ పాటిస్తుండడంతో కార్మికులు ఉపాధి కరువై అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పవర్‌లూమ్‌లకు విద్యుత్‌ను సబ్సిడీపై అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని ప్రభాకర్‌ను కిందకు దించారు.

– సిరిసిల్ల, ప్రజానావ

### నేనున్నాను

నీ తోడు నేనే
నీ నీడ నేనే
నేనే నీ అనంత శక్తిని
నీ ఆత్మ శక్తిని

చీకటిలో వెలుగు కిరణంలా
కంట కనిపెడుతూ ఉంటాను
అభయ హస్తాన్ని అందిస్తూ
ఉంటాను

ప్రేమ శాంతి సహనం
సంతోషానికి మణి కిరీట్టాన్ని
అన్యాయం అక్రమాలు
అవినీతి ఆరాచకాలు ఖండించే
కాలాగ్ని రూపమైన ఖడ్గాన్ని
అద్వితీయమైన నీ
హస్తభూషణాన్ని
నీ కన్నుల్లో కరుణామృతాన్ని
మరో కోణంలో అగ్ని కిరణాన్ని

సదా నీకు ప్రోత్సాహాన్ని
ఉత్సాహాన్ని
సంతోషాన్ని అందిస్తూ అనురతం
చైతన్యం కలిగిస్తూ నిన్ను ప్రగతి
బాటలోకి పయనింప జేసే
నీ జీవన నావను నేనే నీ ధైర్యాన్ని
నేనే నేనే నేనే..
నేనే నీ ధైర్యం.
నీకు వజ్రాయుధాన్ని



మిత్రాజీజి
ప్రభాకర్ రావు గుండవరం,
అత్వెల్లి, మేడ్చల్
సెల్: 99492 67638

# కిడ్నీ మార్పిడి పేరుతో భారీ మోసం



**విశాఖపట్నం, ప్రజానావ :** విశాఖలో అవయవ మార్పిడి పేరుతో భారీ మోసం బయటపడింది. అనారోగ్యానికి గురైన తన భార్య కోసం ఆశ్రయించిన వ్యక్తిని నిండా ముంచారు. అడ్వాన్స్‌గా రూ.10లక్షలు తీసుకుని మోసగించినట్టు పోలీసులకు పిర్యాదు చేశాడు బాధితుడు. దీంతో మహిళ డాక్టర్ సహా ఆమె సహాయకుడిపై చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన విశాఖపట్నంలో వెలుగుచూసింది. విశాఖలో కిడ్నీ మార్పిడి పేరుతో భారీ మోసం వెలుగు చూడటంతో ప్రత్యేకంగా దృష్టి సారించారు పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి. డీసీపీ నేతృత్వంలో ఎనిమిది మందితో సిట్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందంలో డీసీపీ వన్ లక్ష్మీనారాయణ, ద్వారకా ఏసీపీ, సీఐ లతోపాటు ఇద్దరు ఎస్సైలు, మరో ఐదుగురు కానిస్టేబుల్ లో ఉన్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందం పని ప్రారంభించింది. పురుషోత్త పురం ప్రాంతానికి చెందిన గోపి భార్య శారద అనారోగ్యానికి గురైంది. మెడికల్ టెస్టులు చేయించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో డయాలసిస్ కూడా చేయిస్తున్నారు. కిడ్నీ మార్పిడి చేయాల్సి రావడంతో.. కుటుంబ సభ్యులు ఎవరు ముందుకు రాలేదు. తన బ్లడ్ గ్రూప్ కూడా మ్యాచ్ కాకపోవడంతో, సీతమ్మధారలోని ఎన్నారై ఆసుపత్రి డాక్టర్ వాణిని సంప్రదించాడు గోపి. కిడ్నీ మార్పిడి చేయాలని అందుకు అనిల్ అనే ట్రాన్స్ ప్లాంట్ కోఆర్డినేటర్ తన సిబ్బందికి ఆ కేసును అప్పగించింది. కిడ్నీ ఆర్గాన్ డోనర్లు సిద్ధంగా ఉన్నారని, 27 లక్షల రూపాయల ఖర్చవుతుందని అందుకు అడ్వాన్స్‌గా పది లక్షల రూపాయలు చెల్లించాలని సూచించారు. దీంతో ఈ ఏడాది మార్చి మొదటి వారంలో ఐదు లక్షల రూపాయలు అనిల్‌కు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు బాధితుడు గోపి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఏప్రిల్ లో మరో ఐదు లక్షల రూపాయలను దశల వారీగా తన స్నేహితుల ఖాతాల నుంచి ట్రాన్స్‌ఫర్ చేసినట్టు చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత అనిల్ తోపాటు ఆసుపత్రి సిబ్బంది స్పందించకపోయేసరికి, 10 లక్షల రూపాయలు తిరిగి చెల్లించాలని కోరాడు గోపి. దీంతో వాళ్లు తనకు 10 లక్షల రూపాయలు ఇవ్వకపోగా బెదిరింపులకు దిగినట్టు ఫిర్యాదులు పేర్కొన్నాడు బాధితుడు. కిడ్నీ మార్పిడి పేరుతో మోసం వ్యవహారం వెలుగులోకి రావడంతో ఒకసారిగా విశాఖలో కలకలం రేగింది. పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా ఈ కేసుపై దృష్టి సారించారు. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని రంగంలోకి దింపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇక ఘటనకు సంబంధించి మహిళ డాక్టర్ సహా ఆమె సహాయకుడిపై చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.

# టీటీడీపీ పగ్గాలు ఎవరికి..?

- చంద్రబాబు చర్చలు
- ఓసీలవైపే మొగ్గు

**హైదరాబాద్ ప్రజానావ :** తెలంగాణ టీడీపీ పగ్గాలు ఎవరికి అప్పగిస్తే బాగుంటుందని బాబు ఆరా తిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం టీ.టీడీపీ అధ్యక్ష పదవిపై ఆసక్తి నెలకొంది. ఏ సామాజికవర్గానికి ఇస్తారనే చర్చ పార్టీలో కొనసాగుతోంది. రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలు బీసీలకు పెద్దపీట వేయాలని భావిస్తున్న ఈ తరుణంలో ఇక్కడ టీడీపీ పగ్గాలు ఎవరికి ఇస్తారు అనేది ఉత్కంఠగా మారింది. అన్ని పార్టీలు అత్యధిక ఓటు శాతం ఉన్న బీసీలకు దగ్గర అయ్యేందుకు బీసీ నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే మరో మూడు రోజుల్లో చంద్రబాబు నాయుడు తెలంగాణ టీడీపీ నేతలతో సమావేశం కానున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఒసిలకు పార్టీ బాధ్యతలు అప్పగించలేదు. మొన్నటివరకు ఆ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్ లో చేరిన సంగతి తెలిసిందే. అయితే మరోసారి బీసీ నేతకే ఇస్తారా లేక ఓసి నేతకు ఇస్తారా అనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.

### మూడు రోజుల్లో క్లారిటీ

తెలంగాణ తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర సారథి ఎంపికపై మరో మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ముఖ్య నేతలతో సిఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఈనెల 7న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్‌లో సమావేశం కానున్నారు. ఈ భేటీలో పార్టీ అధ్యక్షపై పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుందని నేతలు చెబుతున్నారు. కాసాని జ్ఞానేశ్వర్ రాజీనా మాతో పార్టీకి అధ్యక్షుడు లేకపోవడంతో రాష్ట్రం లో పార్టీ కార్యక్రమాలు, పార్టీ ఉనికి స్తంభించి పోయింది. అయితే మళ్ళీ తెలంగాణ లో పార్టీ నిర్మాణంపై దృష్టి పెడతానని, పార్టీని బలోపేతం చేసి పూర్వవైభవం తీసుకొస్తానని బాబు అన్నా రు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతామని చెప్పడంతో తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి కోసం ఆశవహులు ఎదురు చూస్తున్నారు.



### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా ప్లాన్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో ఉండాలంటే రాష్ట్ర అధ్యక్ష పదవి అవసరం. కేడర్ కు దిశానిర్దేశం, నేతలను సమన్వయం చేయ డం, కార్యకర్తల్లో ఉత్సాహం నింపలంటే సమర్ధవంతమైన నాయకుడు అవసరం. అందుకే పార్టీ అధినేత ఈ అంశంపై ఆచితూచి అడుగులు వేస్తున్నట్టు సమాచారం. బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతలు బాధ్యతలు అప్పగిస్తేనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటే అవకాశం ఉంది.

### అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఒసీలు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాజకీయాలను అంతగా పట్టించుకో లేదు. పూర్తిస్థాయిలో అయన ఆంధ్రప్రదేశ్ రాజ కీయాల్లోనే నిమగ్నమయ్యారు. అయితే ఇక్కడ పార్టీ బాధ్యతలను బీసీ నేతలైన ఎల్ రమణ, కాసాని జ్ఞానేశ్వర్ కు అప్పగించారు. ఇక ఎస్సీ సామాజికవర్గానికి చెందిన భక్కని నర్సింహులుకు ఒకసా రి పార్టీ బాధ్యతలు అప్పగించారు. గడిచిన పదేళ్ళలో ము గ్గురు బడుగు, బలహీనవ ర్గాలకు చెందిన నేతలకే బాబు అవకాశం ఇచ్చారు. కాగా ఈసారి ఓసిలకు అవకాశం వస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ లో సీనియర్ నేత,పార్టీ ఉపాధ్యక్షుడు సామ భూపల్ రెడ్డి, నర్సిరెడ్డి, కట్ర గడ్డ ప్రసూనతో పాటు మరికొంత మంది లీడర్లు అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు సమా చారం. అయితే రాష్ట్రంలో బిఆర్ఎస్ పరిస్థితి పై కూడా చంద్రబాబు నాయుడు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# కుమారీ ఆంటీని కలిసిన సోనూసూద్



**హైదరాబాద్ ప్రజానావ :** కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు కుమారి ఆంటీ. హైదరాబాద్ లోని మాదాపూర్‌లో రోడ్డు పక్కన ఓ ఫుడ్ స్టాల్ నడుపుతున్న ఈమె సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఆమె చెప్పిన 'మీది మొత్తం రూ.1000 అయ్యింది. రెండు లివర్లు ఎక్స్‌ట్రా' అనే డైలాగ్ ఎంత ఫేమస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటి నుంచి యూట్యూబర్లు, సినీ తారలు ఆమె ఫుడ్ స్టాల్ వద్దకు క్యూ కడుతున్నారు. తాజాగా కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్‌లో ప్రముఖ స్టార్ నటుడు సోనూ సూద్ సందడి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఐటీసీ కోహినూర్ పక్కన స్ట్రీట్ ఫుడ్ అమ్ముతున్న కుమారి ఆంటీ వద్దకు వెళ్లిన సోనూసూద్ అక్కడున్నవారందరినీ సర్ప్రైజ్ చేశారు. కుమారి ఆంటీని కలిసి శాలువాతో సత్కరించి బోకే ఇచ్చారు. అనంతరం ఆమెతో సరదాగా మాట్లాడారు. పంచ్‌లు వేస్తూ అక్కడున్న వారిని నవ్వించారు. ఫుడ్ సర్వ్ చేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు కుమారీ ఆంటీ బెస్ట్ ఉదాహరణగా సోనూసూద్ అభివర్ణించారు.

భవిష్యత్తులో ఎలాంటి సాయం అవసరమైన చేస్తానని ఈ సందర్భం గా హామీ ఇచ్చారు. కుమారి ఆంటీని సోనూ సూద్ కలిసిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

- ప్రసవం చేసిన ఆర్టీసీ కండక్టర్
- అభినందించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్ ప్రజానావ :** ఆర్టీసీ బస్సులో పురిటి నొప్పులతో అవస్థపడుతన్న గర్భిణీకి ప్రసవం చేసిన ఆర్టీసీ సిబ్బందిని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆపదలో ఉన్న గర్భిణీకి సాయం చేసి ఆర్టీసి బస్సులో ప్రసవం చేసిన సిబ్బందికి, మహిళా ప్రయాణికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. హైదరాబాద్ బహదూర్ పురలో టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ప్రసవం చేసిన ముషీరాబాద్ డిపో కండక్టర్ సరోజ, మహిళా ప్రయాణికులను అభినందించారు. సమయస్పూర్తితో వ్యవహరించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు. వారికి సరైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. సామాజిక సేవలో ఆర్టీసీ సిబ్బంది కూడా ముందు నిలవడం అభినందనీయం అన్నారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్ లో ఎక్కారు. బహదూర్ పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నారు. బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ సరోజతో పాటు సహా మహిళా ప్రయాణికులను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. ఆర్టీసీ సిబ్బంది సకాలంలో స్పందించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు సేవా స్పూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం అభినందనీయం అన్నారు.



# ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవ ఎన్నిక

## రామచంద్రయ్య, హరిప్రసాద్‌ల విజయం

**అమరావతి ప్రజానావ :** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ తరుపున, మాజీ మంత్రి రామచంద్రయ్య జనసేన తరుపున హరిప్రసాద్ మంగళవారం నామినేషన్లు వేశారు. పోటీగా నామినేషన్లు రాకపోవడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శుక్రవారం ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న సి. రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వీరిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దీంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 12న ఉప ఎన్నిక జరగాల్సి ఉండగా రెండు పదవులు ఏకగ్రీవం కావడంతో ఎన్నికల నిర్వహణ తప్పింది. కడప జిల్లా రాజంపేటకు చెందిన రామచంద్రయ్య టీడీపీ హయాంలో మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2008లో టీడీపీకి రాజీనామా చేసి చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి మంత్రి పదవిని అప్పగించింది. అనంతరం 2018లో వైసీపీలో చేరి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి. హరిప్రసాద్‌ను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఏపీలో జరిగిన ఎన్నికల్లో 175 స్థానాలకు గాను టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన 164 మంది సభ్యులు గెలుపొందగా వైసీపీ కేవలం 11 మంది మాత్రమే విజయం సాధించారు.



# గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల ఆందోళన

- గద్వాల ఎమ్మెల్యేను చేర్చుకోవద్దంటూ నిరసనలు
- నచ్చజెప్పినా వినని వైనం

**హైదరాబాద్ ప్రజానావ :** హైదరాబాద్ గాంధీభవన్‌లో గద్వాల కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని నిరసనకు దిగారు. గాంధీభవన్ ఎదుట కూర్చుని బండ్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని ఎలా చేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ కార్యకర్తలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా కార్యకర్తలు ససేమిరా అంటున్నారు. ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మహేశ్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దు అంటూ ఆ పార్టీ నేతలు నిరసనకు దిగారు. గద్వాల నియోజకవర్గం అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు గాంధీభవన్‌కు తరలివచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే బండ్ల కాంగ్రెస్ కార్యకర్తలను అనేక రకాలుగా వేధించారని వారు వాపోయారు. ప్రజల మధ్య ఎన్నో గొడవలు సృష్టించి భయాందోళనకు గురి చేశారని ఆరోపించారు. తమను ఎన్నో ఇబ్బందులు పెట్టిన అలాంటి ఎమ్మెల్యేని కాంగ్రెస్ లోకి ఎలా రానిస్తామని కార్యకర్తలు అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యే బండ్లను కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల ప్రతి విషయంలో విఫలమైన వ్యక్తి అని అన్నారు. మనుషులను తొక్కేయడం, ఇబ్బందులకు గురి చేయడం, వాళ్ల కుటుంబాలను దెబ్బతీయడం.. ఇలాంటి పనులు, రాజకీయం చేసే కృష్ణమోహన్ రెడ్డి మాకు వద్దే వద్దు అని గద్వాల కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి పదేళ్ల నుంచి మాకు మనశ్శాంతి లేదని వాపోయారు.

# రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల అడ్డగింపు

## జిల్లాల్లోనే అరెస్ట్ చేసిన పోలీసులు




**హైదరాబాద్ ప్రజానావ :** గ్రూప్ పోస్టుల సంఖ్య పెంపు, గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి పాటించాలి, జాబ్ క్యాలెండర్, జీవో 46 రద్దు వంటి డిమాండ్లతో నిరుద్యోగులు పోరుబాటపట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. 30 లక్షల మందితో 'నిరుద్యోగుల మార్చ్' నిర్వహిస్తున్నట్టు తెలంగాణ నిరుద్యోగ జేపీసీ ప్రకటించింది. అయితే నిరుద్యోగులు మార్చ్‌ను ప్రభుత్వం ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నది. జిల్లాల నుంచి యువతను రాజధానికి రాకుండా అక్రమ-అరెస్టులు చేస్తున్నది. హైదరాబాద్ చుట్టూ పికెటింగ్‌లు ఏర్పాటుచేసింది. జిల్లాల నుంచి వస్తున్న ప్రతివాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. అమ్రబాద్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎండీ సయ్యద్, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సుల్తాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు చేశారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపహడ్‌లో సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ బాణావత్ హుస్సేన్‌నాయక్‌ను పోలీసు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో, ఉస్మానియా తదితర వర్సిటీలు, గ్రంథాలయాలు, స్టడీ సర్కిళ్లు, స్టడీ రూమ్‌లతోపాటు అనేక ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ నేతలను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధంలో పెట్టినట్టు తెలుస్తున్నది. నిజామాబాద్ జిల్లాలో పలువురు విద్యార్థి నేతలను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డిని గురువారం రాత్రి కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, కార్యదర్శి యుగేందర్‌నూ అదుపులోకి తీసుకోని వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన విద్యార్థి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హాజీపూర్ చౌరస్తాలో సిద్దాపూర్ పోలీసులు అరెస్టు చేసి అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సేవాలాల్‌సేన రాష్ట్ర కో కన్వీనర్ హుస్సేన్‌నాయక్ సహా మరో 20 మందిని ముందస్తు అరెస్టు చేశారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం కేతేపల్లికి చెందిన అర్జున్, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన నగేశ్‌ను వనపర్తి పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. వరంగల్ జిల్లా ఇంతేజార్‌గంజ్ పోలీసులు గురువారం రాత్రి పలువురు బీజేవైఎం నేతలను అరెస్టు చేశారు. ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగులు నిత్యం ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఓయూతోపాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో కూడా నిరుద్యోగుల నిరసనలు, శాంతియుత ర్యాలీలు కొనసాగుతున్నాయి. జిల్లాల వారీగా ప్రజా గ్రంథాలయాల్లో ప్లకార్డులతో నిరసన ప్రదర్శనలు, ప్రభుత్వ నినాదాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్, ఫ్యాకల్టీ అశోక్ తమ ఇండ్లలోనే ఆమరణ నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.

# తిరుమలలో రెండు రోజులు బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుపతి ప్రజానావ :** శ్రీవారి ఆలయంలో ఈనెల 9, 16వ తేదీల్లో బ్రేక్‌దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ వెల్లడించింది. జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా జూలై 9న నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16న బ్రేక్ దర్శనాలను రద్దు చేశామని అధికారులు తెలిపారు. ఈ కారణంగా జూలై 8, 15వ తేదీల్లో సిఫారసు లేఖలు స్వీకరించబడవని పేర్కొన్నారు.

### లడ్డూ పోటుపై సమీక్ష

టీటీడీ ఈవో శ్యామలరావు జేఈవో వీరబ్రహ్మం శుక్రవారం తిరుమలలో లడ్డూ పోటు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గోకులం విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో వైష్ణవ బ్రాహ్మణ , వైష్ణవ బ్రాహ్మణేతర వర్గాల్లోని లడ్డూల తయారీ కోసం వారి జాబ్‌చార్ట్‌తో సహా , సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. బూందీ ఫ్రై, షుగర్ సిరప్, జీడిపప్పు ఫ్రై, బూందీ మిక్సింగ్, లడ్డూ మౌల్డింగ్, ట్రే లిఫ్టింగ్, కన్వేయర్ బెల్ట్, ప్రసాదం పంపిణీ అధికారులు వివరించారు.




# భారతీయుడు-2 రన్‌టైమ్ 3.04 గంటలు

## సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్

ప్రముఖ నటుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భారతీయుడు 2'సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా వస్తోంది. తాజాగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి చేసుకుంది. కొన్ని సూచనలు ఇస్తూ సెన్సార్ బోర్డు దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. 'భారతీయుడు 2' రన్‌టైమ్ ఏకంగా 3.04 గంటలు ఉంది. కొన్ని సన్నివేశాల్లో ఉపయోగించిన పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డ్ చిత్రబృందాన్ని సూచించింది. ఇంత నిడివి ఉన్న చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే అందుకు తగిన కథ, కథనాలు ఉండాలి. అయితే శంకర్ ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయన్నారు. జులై 12న ఈ సినిమా విడుదల కానుంది. ఇటీవల వచ్చిన 'యానిమల్', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలు మూడు గంటలకు పైగా రన్‌టైమ్‌తో విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి జాబితాలో కమల్ హాసన్ 'భారతీయుడు 2' చేరింది. ఆ సినిమాలన్నీ విజయం సాధించి కలెక్షన్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే 'భారతీయుడు 2'పై భారీ అంచనాలున్న నేపథ్యంలో ఈ చిత్రం కూడా మంచి వసూళ్లు సాధించడం ఖాయమని సినీప్రియులు అభిప్రాయ పడుతున్నారు. 'భారతీయుడు' 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది. సేనాపతి పాత్రలో కమల్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. అవినీతిపై ఉద్ధం చేసే లక్ష్యంతో చిత్ర కథ నడవనుంది.

# అసలు కథంతా ముందున్నది

## కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్, అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు. దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. త్వరలోనే ఈ సైన్స్ ఫిక్షన్ రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టు కున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంట్గీ ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు. ఇప్పుడు నాగ్ అశ్విన్ కామెంట్స్‌తో అవి రెట్టింపయ్యాయి.




# వినూత్న కథాంశంతో..
# సరిపోదా శనివారం మూవీ


'సరిపోదా శనివారం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. నాని ఇందులో సూర్య అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. ఆ పాత్రకు సంబంధించిన రెండో లుక్‌ను గురువారం విడుదల చేశారు. శనివారాల్లో యాక్షన్ కోణంలో హింసాత్మకంగా కనిపించే సూర్య.. మిగిలిన రోజుల్లో ఎలా ఉంటాడన్నది ఈ ప్రచార చిత్రంతో చూపించారు. నాని ఆ పోస్టర్‌లో పక్కింటి కుర్రాడి తరహాలో బైక్‌పై చిరునవ్వులు చిందిస్తూ రావడం కనిపించింది. 'వినూత్నమైన కథాంశంతో రూపొందుతోన్న యాక్షన్ చిత్రమిది. దీంట్లో నాని పాత్ర రెండు కోణాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది' అని చిత్రవర్గాలు తెలిపాయి. ఇది ఆగస్టు 29న థియేటర్లలోకి రానుంది. సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: జి.మురళి.

# ఎన్‌ఆర్‌కె 21 టైటిల్‌తో నందమూరి
# కళ్యాణ్ రామ్ తాజా చిత్రం

నందమూరి కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న కొత్త చిత్రం ఎన్‌ఆర్‌కె 21.. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్, అశోక క్రియేషన్స్ అశోక్ వర్ధన్ ముప్పా , సునీల్ బలుసు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ పరిసరాల్లో శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ రోజు కళ్యాణ్ రామ్ జన్మదినం సందర్భంగా మేకర్స్ సినిమా నుంచి ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి కళ్యాణ్ రామ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్టర్‌లో చుట్టూ మనుషులు అగ్నికి అహుతై ఉండగా చేతిలో నిప్పుతో కళ్యాణ్ రామ్ ఉన్న లుక్‌ను విడుదల చేసారు. మీరు ఆదర్శంగా ఉండలేకపోతే భయపెట్టే వాడిలా ఉండండి' అంటూ డైలాగ్స్ ట్యాగ్ చేశారు. చిత్రంలో సాయి మంజ్రేక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, లేడీ సూపర్ స్టార్ విజయ శాంతి ఓ కీలక పాత్ర పోషిస్తుంది. వీరితో పాటు బాలీవుడ్ నటుడు సోహైల్ ఖాన్, శ్రీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ఎడాది చివరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# అమెజాన్ కోసం రానా షో



ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తెలుగులో సినిమా చేసి చాలా కాలం అయింది. 2022 లో పవన్ కళ్యాణ్ తో చేసిన 'భీమ్లా నాయక్' తరువాత వచ్చిన 'విరాట పర్వం' విడుదలైన తరువాత, రానా తెలుగు సినిమా చెయ్యలేదు. సుమారు రెండు సంవత్సరాలకి పైగా అయింది, రానా తెలుగు సినిమా వొప్పుకొని. అయితే ఇప్పుడు రానా దగ్గుబాటి తమిళ సినిమా చేస్తున్నారు. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న 'వెట్టియాన్' లో రానా విలన్ గా నటిస్తున్నాడు. దీనికి 'జై భీం' ఫేమ్ టిజె జ్ఞానవేల్ దర్శకుడు. ఈ సినిమా చిత్రీకరణ ఇంకా కొంచెం మిగిలి వుంది అని తెలిసింది. ఇదిలా ఉండగా రానా దగ్గుబాటి ఈమధ్య చాలా చిన్న సినిమాలని ప్రోత్సహిస్తున్నాడు. ఇంతకు ముందు 'పరేషాన్' అనే సినిమాని ప్రోత్సహించినట్టుగానే ఇప్పుడు '35' అనే సినిమాకి రానా ముందుండి నడిపిస్తున్నాడు. అలాగే మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ తో ఒక సినిమా నిర్మిస్తున్నాడు రానా. ఈ సంవత్సరం ఈ సినిమా చిత్రీకరణ మొదలవుతుందని తెలుస్తోంది. ఇవి కాకుండా రానా దగ్గుబాటి అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఒక షో చేస్తున్నట్టుగా తెలిసింది. ఈ షో కి 'ది రానా కనెక్షన్' అని పిలుస్తున్నారు. ఇందులో రానా దగ్గుబాటి దక్షిణాదికి చెందిన అగ్ర నటులను ఒక దగ్గరకి చేర్చి వారితో సంభాషించనున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఇంతకు ముందు నటులతో చాలా షో లు వచ్చినా, రానా ఇది తన మార్కు వుండేటట్టుగా ఒక అద్భుతమైన కాన్సెప్ట్ తో వెళుతున్నట్టుగా తెలిసింది. ఈ షో కోసమని రామానాయుడు స్టూడియో లో ఒక సెట్ కూడా తయారవుతోంది అని వినికిడి. అలాగే కొన్ని తెలుగు సినిమాలు కూడా ఈ సంవత్సరం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇవన్నీ కాకుండా 'రానా నాయుడు' వెబ్ సిరీస్ రెండో సీజన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో తన చిన్నాన్న వెంకటేష్ తో నటిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి సీజన్ అద్భుతమైన విజయం సాధించింది.



# 9 నెలల్లో పూర్తి చేయండి

**• అసెంబ్లీ బిల్డింగ్ సముదాయాలపై స్పీకర్ ఆర్డర్**
**• అధికారులతో పరిశీలించిన అయ్యన్న పాత్రుడు**

**అమరావతి :** అమరావతి రాజధాని ప్రాంతంలో ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పర్యటించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన నిర్మాణ సముదాయాలను పరిశీలించారు. ఈ భవనాలను 9 నెలల కాలంలో పూర్తి చేయాలని సీఆర్డీఏ అధికారులను కోరారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్ లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల భవన సముదాయాలపై స్పీకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎంఎల్ఏ, ఎంఎల్సి క్వార్టర్ల భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ 9 మాసాల్లోగా పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఒక నిర్దిష్ట కాలవ్యవధి ప్రకారం పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా అమరావతి రాజధాని ప్రాంతంలో ఎంఎల్ఏ,ఎంఎల్సిల నివాస భవన సముదాయాలతో పాటు ఇతర భవనాల పనులు నిలిచిపోయాయని స్పీకర్ అన్నారు. పనులు ఎక్కడివి అక్కడే నిలిచి పోవడంతో వాటికి సంబంధించిన మెటీరియల్ అంతా తుప్పు పట్టిపోయే పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. పూర్తి చేసేందుకు అయ్యే అంచనా వ్యయం కూడా పెరిగి పోయిందని పేర్కొన్నారు. అసెంబ్లీ భవనంలో లీకేజీలు ఉన్నట్టు గుర్తించామని వాటిని వెంటనే అరికట్టాలని అధికారులకు స్పీకర్ సూచించారు. అదే విధంగా ప్రస్తుతం మీడియా పాయింట్ ఉన్న ఎనెక్సా భవనంలో కూడా సౌకర్యాలను మెరుగు పర్చాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అసెంబ్లీకి సంబంధించిన ప్రత్యేక గ్రంధాలయన్ని అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని.. ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ కు సూచించారు. అసెంబ్లీ కమిటీల చైర్మెన్ లకు కూడా ఈ భవనంలోనే రూమ్ లను ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీకి వచ్చే వారికి సౌకర్యవంతంగా ఉండే విధంగా చిన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలని స్పీకర్ దిశానిర్దేశం చేశారు. ఈసమావేశంలో సిఆర్డిఎ కమిషనర్ కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ 2019 నాటికి ఎంఎల్ఏ, ఎంఎల్సిల క్వార్టర్లకు సంబంధించి 77 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. మిగతా పనులు పూర్తి చేసి ఆభవనాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు యుద్ద ప్రాతిపదికన పనులు చేపడతామని అన్నారు. చాలా వరకూ ఫినిషింగ్ పనులే పెండింగ్‌లో ఉన్నందును త్వరితగతిన పనులు నిర్వహిస్తామని తెలిపారు. 9 మాసాల్లో పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదే విధంగా శాశ్వత అసెంబ్లీ భవనం అందుబాటులోకి వచ్చే లోగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ భవనం నిర్వహణను పూర్తి స్థాయిలో మెరుగు పర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటాని వివరించారు. సౌకర్యాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించారు.

# జగన్‌పై కేసు పెట్టాలి


**మంత్రి రామానాయుడు డిమాండ్**



**విశాఖపట్నం :** ఈవీఎంల ధ్వంసం తప్పుకాదని జగన్ అనడం సరికాదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జగన్ వ్యాఖ్య లపై ఎన్నికల కమిషన్ సుమోటోగా కేసు పెట్టా లని కోరారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోకుండా ప్రజలను జగన్ తప్పుబడుతున్నారని మండిపడ్డారు. ప్రజలపై నిందలు వేయడం సరికాదని హితవుపలికారు. జగన్ ఇలాగే ఉంటే మొన్నటి ఎన్నికల్లో రెండంకెలే మిగిలాయని.. భవిష్యత్తులో ఒక సంఖ్య మాత్రమే మిగులుతుందని ఎద్దేవా చేశారు. జలవనరుల శాఖను గాడిలో పెడతామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. జలవనరుల శాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయని గుర్తుచేశారు. గత ప్రభుత్వం కాల్వల్లో మట్టి కూడా తీయలేదని ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో ప్రణాళికతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. కృష్ణా డెల్టా ఆయకట్టుకు ఆగస్టులోపు సాగునీటిని ఇవ్వడం సాధ్యం కాదని తెలిపారు. ఖరీఫ్‌కు అవాంతరాలు లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. ప్రతి రిజర్వాయర్‌లో జగన్ నిర్లక్ష్యం కనిపిస్తోందని మంత్రి నిమ్మల అన్నారు. పులిచింతల ప్రాజెక్టులో గతంలో 40 టీఎంసీలు నిల్వ ఉంచుకుని వాడుకునే వాళ్లమని.. ప్రస్తుతం అర టీఎంసీ కూడా లేదని తెలిపారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు కొంచెం తాగు, సాగు నీరు ఇవ్వగలుగుతున్నామని చెప్పారు. జగన్ పాలనలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ బాగా నష్టపోయిందని తెలిపారు. అసమర్థ పాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్లు వెనక్కి వెళ్లాయని అన్నారు.

# నాకు ప్రాణహాని ఉంది

**మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపణలు : హైకోర్టులో పిటిషన్**



**అమరావతి :** తనకు ప్రాణహాని ఉందని, భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ఏపీ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు ఉన్న ఫోర్ ప్లస్ ఫోర్ గన్‌మెన్ల భద్రతను యధావిధిగా కొనసాగించాలని కోరారు. భద్రతను ఉపసంహరించడాన్ని సవాల్ చేస్తూ కోర్టులో అంబటి పిటిషన్ వేశారు. భద్రత పునరుద్ధరణపై పల్నాడు ఎస్పీ, డీజీపీకి వినతిపత్రాలు సమర్పించినా ప్రయోజనం లేదని వాపోయారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి ఇరువాదనలు విని తదుపరి విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేశారు. ఈ వ్యాజ్యానికి సంబంధించి పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించారు.

# రాష్ట్రానికి నిధులివ్వండి

• బడ్జెట్‌లో ఏపీకి ఎక్కువ కేటాయింపులు ఇవ్వాలి
• ఆర్థిక మంత్రిని కోరిన సీఎం చంద్రబాబు
• రాజ్‌నాథ్‌సింగ్, నడ్డాలతో కూడా భేటీ



**ఢిల్లీ :** సిఎం హోదాలో తొలి సారి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది,. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రాజెక్టుల కోసం తొలి పర్యటనలోనే చంద్రబాబు వరుస భేటీలు నిర్వహిస్తున్నారు ప్రధాని మోదీతో సహా తొలిరోజు 7గురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో సిఎం భేటీ అయ్యారు. శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు సహా పలు కీలక అంశాలను చంద్రబాబు నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వీలైనంతగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, పీయూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్, హర్ దీప్ సింగ్, ఆర్థిక సంఘం చైర్మన్‌లతో బాబు భేటీ అయ్యారు. శుక్రవారం ఉదయం నీతిఆయోగ్ ఛైర్మన్,సీఈవోలతో భేటీ అయ్యారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఎంపీలతో కలిసి భేటీ అయ్యారు. చంద్రబాబు పర్యటనలో రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నడ్డా, నీతీ ఆయోగ్ సీఈవోలతో పాటు పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో భేటీ అవుతున్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో నాటి ముఖ్యమంత్రి జగన్ డిల్లీ పర్యటనలకు, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనల్లో వ్యత్యాసంపై హస్తినలో సైతం విస్తృత చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం వినతులతో వస్తున్న కారణంగా ఏపి సిఎంకు ఢిల్లీలో ప్రాధాన్యం లభిస్తోంది. చంద్రబాబుకు కేంద్ర మంత్రులు తగిన గౌరవం ఇస్తున్నారు. లోక్‌సభలో టీడీపీకి పెరిగిన బలం నేపథ్యంలో చంద్రబాబుకు డిల్లీలో అందుకు తగ్గట్టుగా గౌరవం లభిస్తోంది. కేంద్ర పెద్దల స్పందన వేగంగా, సానుకూలంగా ఉందంటున్న ఏపీ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రులతో పాటు.... వివిధ శాఖల్లో ఉన్న 60 మంది ఐఏఎస్ అధికారులకు ఏపీ సిఎం చంద్రబాబు విందు ఇచ్చారు. రాష్ట్రానికి సంబంధించి నిధుల విడుదలకు సహకరించాలని కోరారు. ప్రాజెక్టుల మంజూరుతో పాటు శాఖా పరమైన సహాయంలో చొరవ చూపాలని ఐఏఎస్‌లను చంద్రబాబు కోరారు. ఢిల్లీ ప్రర్యటనలో ప్రతి శాఖకు సంబంధించి పెండింగ్ పనుల వివరాలతో కేంద్ర మంత్రులను చంద్రబాబు కలుస్తున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి నడ్డాతో రాష్ట్ర మంత్రులు, ఎంపీలతో కలిసి భేటీ అయ్యారు. వైద్య రంగానికి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, అనుమతులను వేగంగా మంజూరు చేయాని నడ్డాకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించండి

**పవన్ కల్యాణ్ కు హరిరామజోగయ్య లేఖ**



**విశాఖపట్నం :** ఏపీలో లేఖ రాజకీయాలు మొదల య్యాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య లేఖ రాశారు. ఈ లేఖ రాజకీయంగా చర్చనీయాంశమైంది. పూర్తిస్థాయిలో రాజకీయ విశ్లేషణాత్మక లేఖగా పేర్కొన్నారు ఆయన. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయిన నారాచంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమ-పాళ్లల్లో పరుగులు పెట్టిస్తారని భావిస్తున్నానన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉండాలి తప్ప రాజకీయ లబ్ధి కోరే విధంగా ఉండకూడదని తెలిపారు. అభివృద్ధి కూడా ఒకే చోట కేంద్రీకరించొద్దని పేర్కొన్నారు. ప్రధానంగా కాపు సామాజికవర్గం ఆశిస్తున్న ఐదు శాతం రిజర్వేషన్లను తమ పాలనలో అమలు చేస్తారని ఆశిస్తున్నానని డిప్యూటీ సీఎంకు రాసిన లేఖలో ప్రస్తావించారు. గతంలో కాపుసామాజికవర్గానికి రిజర్వేషన్లు కల్పిస్తామని, కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు అప్పటి సీఎం చంద్రబాబు. అయితే అది సాధ్యం కాలేదు. అందులో భాగంగానే ఈ కాపు రిజర్వేషన్ ప్రస్తావన చేసినట్లు తెలుస్తోంది. కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగ పేరు పెట్టాలని కోరారు. సినిమాలు మానేయకుండానే సగం రోజులు షూటింగులకు, మిగిలిన సగం రోజులు రాష్ట్ర పరిపాలనకు కేటాయించాలని సూచించారు. అలాగే చేసే సినిమాలు కూడా సమాజానికి ఉపయోగపడేవి, సందేశాత్మకంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో నిర్వీర్యమైన జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ రాజ్ వ్యవస్థలను ఆ శాఖ మంత్రిగా బలోపేతం చేయాలని మాజీ ఎంపీ హరిరామ జోగయ్య ఈ లేఖలో పేర్కొన్నారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రాల్లో ఎమ్మార్వో ఆఫీసులు మొదలు జిల్లా కలెక్టర్ భవనాలను, సచివాలయ కట్టడాలను సమకూర్చి అభివృద్దికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీంతో పాటూ రోడ్లు, డ్రైనేజీలు, సాగు నీరు, విద్యుత్, పారిశుద్ధ్యం లాంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. వీటిపై డిప్యూటీ సీఎం ఎలా స్పందిస్తారో చూడాలి.

# పవన్ టార్గెట్ ద్వారంపూడి

**అందుకే కాకినాడ పర్యటన..?**



**విశాఖపట్నం :** కాకినాడ జిల్లాల్లో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తల నోట ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేరే వినబడుతుంది. గత ప్రభుత్వం హయాంలో ఆయన డైరెక్షన్ లో జరిగిన వ్యవహారాలన్నింటిపై ఫోకస్ పెట్టేస్తున్నారు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. గత ప్రభుత్వ హయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పవన్‌కు చేతనైతే కాకినాడ సిటీలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగతంగా విమర్శలు చేశారు. దీంతో జనసేనకు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మధ్య వైరం పెరిగింది. పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి నివాసం ఎదుట ఆందోళనకు యత్నించిన జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలపై ఆయన అనుచరులు దాడి చేశారు. దీంతో అప్పట్లో పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. వివిధ సభల్లో ద్వారంపూడిపై జనసేనాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చీడపురుగు మదమెక్కి మాటలాడుతోందంటూ తీవ్ర పదజాలంతో మండిపడ్డారు. దీనికి ద్వారంపూడి కూడా స్పందించి అదే రీతిలో కౌంటర్ ఇచ్చేవారు. ఇలా ఎన్నికల వరకు ఈ తంతు కొనసాగింది. అలాగే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కాకినాడ పోర్టును అడ్డా పెట్టుకొని ఆఫ్రికా దేశాలకు అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. కాకినాడలో ఆయన అనుచరుల రౌడీయిజం, కబ్జాలు వంటి ఆరోపణలు అనేకం ఉన్నాయి. జిల్లాల్లో మొత్తం ఆయన పెత్తనమే ఉండేది. కలెక్టర్, ఎస్పీ నుంచి అందరు అధికారులు ఆయన చెప్పుచేతుల్లోనే ఉండేవారన్న టాక్ ఉండేది. తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ కాకినాడలో జరిగిన వ్యవహారాల్లో తలదూర్చేవారు కాదు. అందుకు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డే కారణంగా చెబుతుంటారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కూరసాల కన్నబాబు మంత్రిగా ఉండి, కాకినాడ వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించారు. ఆయన జోక్యాన్ని చంద్రశేఖర్ రెడ్డి అడ్డుకున్నారు. దీంతో వారిద్దరి మధ్య కూడా కొంత కాలం జగడం నడిచింది. మళ్లీ జగన్మోహన్ రెడ్డి జోక్యంతో అది సమిసిపోయింది. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాస్కర్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గానూ, తమ్ముడు వీరభద్రరెడ్డి రాష్ట్ర రైసు మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. దీంతో అక్రమ బియ్యం తరలింపు చంద్రశేఖర్ రెడ్డి సులువుగా చేశారని ఆరోపణలు ఉన్నాయి. అంతకు ముందు కృష్ణా జిల్లాలో అడపదడపా చేసినా రెండు రోజుల పాటు సుధీర్ఘంగా పర్యటించింది మాత్రం కాకినాడలోనే..! నాదెండ్ల మనోహర్ రెండు రోజుల పాటు కాకినాడ సిటీలో పర్యటించి ద్వారంపూడి చంద్రశేఖర్ లెక్కలతో పాటు మరికొన్ని అంశాలపై ఆరా తీశారు. దీంతో ద్వారంపూడే వ్యవహారాలను బయటికి తీయటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి లెక్కలను బయటికి తీయటమే టార్గెట్ అని స్పష్టం అయింది.



# కుల గణన స్థానంలో నైపుణ్య గణన

**• జగన్ పాలనలో అమరావతికి అన్యాయం**
**• వచ్చే ఐదేండ్లలో అమరావతిని తీర్చిద్దుతాం**
**• ఢిల్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన**

**ఢిల్లీ :** ఐదేళ్ల జగన్ పాలనలో సరిదిద్దలేనంత నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేసిన ఆయన ఐదేళ్లపాటు రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వవచ్చన్నారు. కేంద్రం నుంచి తాము ఎలాంటి పదవులూ ఆశించలేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు.వాజ్‌పేయీ ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదని గుర్తు చేశారు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని వాజ్‌పేయీ కోరినా తీసుకోలేదన్నారు. ఎన్డీయేలో ఉన్నందున అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నామని చెప్పారు. ఇప్పుడు కూడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులే తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్డీఏ ఇచ్చిన మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నామన్న ఆయన జగన్ పాలనతో అమరావతిపైన ఆకర్షణ కొంత వరకు తగ్గిందని వ్యాఖ్యానించారు. అమరావతికి పూర్వ వైభవం తేవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘటించారు. అమరావతిలో 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. అమరావతికి అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తున్నామని అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్స్ సహా అన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో తొలుత నిర్మాణంలో ఉన్నవాటిని పూర్తి చేస్తామని చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తామన్నారు. నైపుణ్య గణనకు త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడించారు. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తామన్న చంద్రబాబు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తామన్నారు. పీపీపీ నమూనా స్థానంలో పీ-4 విధానం తెస్తామని చెప్పారు. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలూ అడుగుతున్నాయని చెప్పిన చంద్రబాబు డెవిల్‌ను నియంత్రించామని కామెంట్స్ చేశారు. ఇకపై ఎవరికీ ఇబ్బంది ఉండదని దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్పక హాజరవుతానని ప్రకటించారు.



# కుర్రాళ్లకు భళే ఛాన్స్

- సమరోత్సాహంతో భారత్
- ఫేవరెట్‌గా జింబాబ్వే
- నేడే తొలి టీ20

**హరారే:** జింబాబ్వేతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. శనివారం ఇరు జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరుగనుంది. ఈ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. ప్రపంచకప్‌లో ఆడిన సీనియర్లకు, ఇతర క్రికెటర్లకు ఈ సిరీస్‌లో విశ్రాంతి కల్పించారు. గిల్ నేతృత్వంలో దాదాపు పూర్తిగా కొత్త జట్టే సిరీస్‌లో బరిలోకి దిగుతోంది. మరోవైపు జింబాబ్వే పూర్తి స్థాయి జట్టుతో సిరీస్‌కు సిద్ధమైంది. ఆతిథ్య జట్టుకు సీనియర్ ఆల్‌రౌండర్ సికందర్ రజా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. భారత్ పూర్తిగా యువ ఆటగాళ్లతో నిండివుంది. గిల్ తప్ప సీనియర్లు ఎవరూ జట్టులో లేరనే చెప్పాలి. ఇలాంటి స్థితిలో భారత్ ఎలా ఆడుతుందనే అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. కెప్టెన్ గిల్‌పై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. ఇక ఐపిఎల్‌లో మెరుపులు మెరిపించిన ఆటగాళ్లకు సిరీస్‌లో చోటు కల్పించారు. గిల్‌తో పాటు అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్, జితేష్ శర్మ, రింకు సింగ్, సుందర్‌లు జట్టులో కీలక ఆటగాళ్లుగా ఉన్నారు. రుతురాజ్, అభిషేక్‌లు ఐపిఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన విషయం తెలిసిందే. ఈసారి కూడా వీరిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. కెప్టెన్ గిల్‌తో కలిసి రుతురాజ్, అభిషేక్‌లలో ఎవరూ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారనేది ఇంకా స్పష్టత రాలేదు. సీనియర్లు లేకున్నా యువ క్రికెటర్లతో కూడిన భారత్‌ను తక్కువ అంచనా వేయలేం. ఐపిఎల్‌లో ఆడిన అనుభవం ఆటగాళ్లకు సానుకూలంగా మారనుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమతూకంగా కనిపిస్తోంది. ప్రతిభావంతులైన బ్యాటర్లు, బౌలర్లు జట్టుకు అందుబాటులో ఉన్నారు. ఇక సిరీస్‌లో అందరి దృష్టి అభిషేక్ శర్మపై నిలువనుంది. అతను ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది.

### ఇదే మంచి తరుణం..

మరోవైపు యువ ఆటగాళ్లకు ఇది మంచి అవకాశంగా చెప్పొచ్చు. రానున్న రోజుల్లో టీమిండియాలో చోటు సంపాదించాలంటే అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత వీరిపై నెలకొంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు కొంత కాలంగా యువ ఆటగాళ్లకు వరుస అవకాశాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జింబాబ్వే సిరీస్‌లోనూ యువ ఆటగాళ్లకే ఛాన్స్ ఇచ్చారు. కుర్రాళ్లు కూడా ఈ ఛాన్స్‌ను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధమయ్యారు. గిల్, అభిషేక్, పరాగ్, రింకు, జురేల్, అవేశ్ ఖాన్, ఖలీల్, సాయి సుదర్శన్, బిష్ణోయ్ తదితరులతో భారత్ చాలా బలంగా ఉంది. తమ మార్క్ ఆటతో చెలరేగితే జింబాబ్వేను ఓడించడం పెద్ద కష్టమేమీ కాదు.

### తక్కువ అంచనా వేయలేం..

ఇక ఆతిథ్య జింబాబ్వే జట్టును కూడా తక్కువ అంచనా వేయలేం. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆ జట్టు సమతూకంగా కనిపిస్తోంది. సికందర్ రజాపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా జట్టు ను ముందుండి నడి పించాల్సిన బాధ్యత అతనిపై నెలకొంది. జొనాథన్ క్యాం ప్‌బెల్, ఇన్నొసెంట్ కైయా, బ్రియాన్ బెన్నెట్, క్లైవ్ మదాం డె, లుక్ జొంగ్వె, మసకద్జా తదితరులతో జట్టు బలంగా కనిపిస్తోంది. ఇరు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో సిరీస్ ఆసక్తికరంగా సాగడం ఖాయం.

**జట్ల వివరాలు:**

**భారత్:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్, రవి బిష్ణోయ్, సాయి సుదర్శన్, జితేష్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, హర్షిత్ రాణా.

**జింబాబ్వే:** బ్రియాన్ బెన్నెట్, మరుమాని, సికందర్ రజా (కెప్టెన్), జొనాథన్ క్యాంప్‌బెల్, క్లైవ్ మదాండె, ఇన్నొసెంట్ కైయా, వెస్లీ మధేవర్, లుక్ జొంగ్వే, వెల్లింగ్టన్ మసకద్జా, మజరబ్బాని, రిచ్ నగర్వా, టెండయ్, చతరా, బ్రాండన్ మవుతా, డియాన్ మేయర్స్, ఫరాజ్‌అక్రమ్, అంతుమ్ నఖ్వీ.



## ప్రిక్వార్టర్ ఫైనల్లో
# అల్కరాజ్, జాస్మైన్

### వింబుల్డన్ ఓపెన్

**లండన్:** వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్, మూడో సీడ్ కార్లొస్ అల్కరాజ్ (స్పెయిన్) పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో ఏడో సీడ్ జాస్మైన్ పొలిని (ఇటలీ), పౌలా బడోసా (స్పెయిన్), 12వ సీడ్ మాడిస్ కీస్ (అమెరికా) తదితరులు నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. శుక్రవారం జరిగిన మూడో రౌండ్‌లో పొలిని 7-6, 6-1 తేడాతో బియాంకా అండ్రెస్కొ (కెనడా)పై విజయం సాధించింది. తొలి సెట్లో పొలినికి ప్రత్యర్థి నుంచి కాస్త గట్టి పోటీ ఎదురైంది. అయితే చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న జాస్మైన్ టైబ్రేకర్‌లో సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో మాత్రం పొలిని ఆరంభం నుంచే దూకుడుగా ఆడి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. మరో మ్యాచ్‌లో లులు సున్ రడొవిక్ (న్యూజిలాండ్) జయకేతనం ఎగురవేసింది. చైనాకు చెందిన జు లిన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో రడొవిక్ 7-6, 7-6తో జయభేరి మోగించింది. మరోవైపు కీస్ మూడో రౌండ్‌లో అలవోక విజయం సాధించింది. ఉక్రెయిన్‌కు చెందిన 18వ సీడ్ మార్టకొస్టియుక్‌తో జరిగిన పోరులో కీస్ 6-4, 6-3తో గెలుపొందింది. ఉత్కంఠభరితంగా సాగిన మరో పోరులో బడోసా 7-6, 4-6, 6-4తో విజయం సాధించి నాలుగో రౌండ్‌కు చేరుకుంది. 19వ సీడ్ ఎమ్మా నవారొ (అమెరికా) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మూడో రౌండ్‌లో ఎమ్మా 2-6, 6-3, 6-3తో జయభేరి మోగించింది. ఇక నువ్వానేనా అన్నట్టు సాగిన పురుషుల సింగిల్స్‌లో అల్కరాజ్ అతికష్టం మీద గట్టెక్కాడు. అమెరికాకు చెందిన ఫ్రాన్సెస్ టియఫొయ్‌తో జరిగిన మారథాన్ సమరంలో అల్కరాజ్ 5-7, 6-2, 4-6, 7-6, 6-2తో విజయం సాధించాడు. ఐదు సెట్ల పాటు పోరు ఆసక్తికరంగా సాగింది. ఫ్రాన్సెస్ చివరి వరకు గట్టిగా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. తీవ్ర ఒత్తిడిని సయితం తట్టుకుని చివరి వరకు నిలకడగా ఆడిన అల్కరాజ్ మ్యాచ్‌ను దక్కించుకున్నాడు. మరో పోటీలో టామీ పాల్ (అమెరికా) విజయం సాధించాడు. కజకిస్థాన్ ఆటగాడు అలెగ్జాండర్ బబ్లిక్‌తో జరిగిన పోరులో పాల్ 6-3, 6-4, 6-2తో జయకేతనం ఎగుర వేశాడు. పదో సీడ్ దిమిత్రోవ్ (బల్గేరియా) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. ఫ్రాన్స్ ఆటగాడు మోన్‌ఫీల్స్‌తో జరిగిన పోరులో దిమిత్రోవ్ 6-3, 6-4, 6-3తో విజయం సాధించాడు.













# జాతీయ స్థాయి హాకీ పోటీలకు తూంపల్లి క్రీడాకారులు

**సిరికొండ ప్రజానావ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తూంపల్లి గ్రామ క్రీడాకారులు జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ అధ్యాపకుడు నగేశ్ తెలిపారు. గత నెల 23న గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ జూనియర్ జాతీయ హాకీ ఎంపిక పోటీల్లో అక్షయ, రాజశ్రీ, శ్రీజ, మనోజ్, నితిన్ పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. తూంపల్లి గ్రామ క్రీడాకారులు జాతీయ హాకీ పోటీలకు ఎంపిక కావడంపై గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, సెక్రెటరీ ఎస్. రమణ క్రీడాకారులను అభినందించారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657